17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 05 మే 2024 | పేజీలు 8

# చిత్తూరును స్మార్ట్ సిటీగా చేయడమే లక్ష్యం

## -తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

### - అభివృద్ధి కోసం టీడీపీకి ఓటేయండి : ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల



**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గంను స్మార్ట్ సిటీ చేయడమే లక్ష్యంగా పని చేస్తానని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ అన్నారు. ఈ మేరకు శనివారం చిత్తూరు నగరంలోని చర్చి వీధి, మార్కెట్ చౌక్ లలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ జిజేయం ఫర్ చిత్తూరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీ, టిఫిన్ సెంటర్లకు వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరించి చిత్తూరు నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు తెలుగుదేశం మిగతా 2లో

# ఈ యాదవ్ జీవితంలో చీకటి కోణం..!



- స్కాములు దోపిడీలు ఆయన నైజం..
- సామాన్య కుటుంబం నుంచి రూ.కోట్లకు అధిపతి ఎలా అయ్యాడు..
- గురువుని.. ప్రేమించి పెళ్ళి చేసుకున్న యాదవ్..
- యాదవ జీవితంలో మరో కోణం...

**అమరావతి మేజర్‌న్యూస్:** ఆయన ఇటీవల రాష్ట్రంలో స్థాపించిన నూతన పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆయన జీవితంలో చీకటి కోణం ప్రజలకు తెలుసా? ఒక సామాన్య రైతుకుటుంబం లో పుట్టిన వ్యక్తి నేడు కోట్లకు ఎలా పడగలెత్తారు? అతని చీకటి జీవితం ఎవరికైనా తెలుసా? అతను ఎలా కోట్లు సంపాద్తిచాడు.అతని కుటుంబ నేపథ్యం ఎవరైనా అడిగారా? చిత్తూరు జిల్లా, పెద్దపంజాణి మండలం, దాసార్లపల్లి లో ఆ కుటుంబంలో ఆయన నాల్గవ సంతానమైన ఇతను తనకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్య వాలంటీర్ విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయురాలిని, తనకంటే పెద్దదైన టీచర్ ను ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. ప్రేమ పెళ్ళి తర్వాత ఇరుకుటుంబాలు ప్రేమికులను ఇంటి నుండి గెంటివేస్తే ఎక్కడ తలదాచుకున్నారు. ఆయన భార్య కష్టపడి చదివి హిందీ టీచర్ ఉద్యోగం సాధించినది. చిత్తూరు జిల్లా నుంచి ఏకంగా చెన్నై లో ఏదో ఒక కేసులో ఇరుక్కొని ఇంటికి వచ్చి తన తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టి తనకు రావల్సిన వాటాకు మిగతా 2లో

# భూమన కుటుంబానికి 'రెడ్ల'గండం





- తిరుపతి రెడ్ల పై ఉక్కు పాదం మోపిన భూమన కరుణాకర్ రెడ్డి
- రాజకీయ ఆర్థిక అన్ని రంగాల్లోనూ తిరుపతి రెడ్లకు మొండి చేయి
- రహస్య ఓటింగ్ కు మొగ్గు చూపు
- కరపత్రాలు వేసేందుకు కూడా సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం
- 2024లో భూమన కుటుంబానికి తిరుపతి రెడ్లు గుణపాఠం చెప్పే అవకాశం

**అమరావతి మేజర్‌న్యూస్:** గతంలో తిరుపతి రెడ్లకు ఓ ప్రత్యేకత ఉండేది. రెడ్డి కుటుంబ పెద్దలు వారి జాతి రెడ్లతోపాటు ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాలు ,అన్ని కులాలను అక్కున చేర్చుకుని వారిని సామాజిక రాజకీయ ఆర్థికంగా ముందుకు నడపటంతో పాటు రెడ్లతో పాటు మిగితా అన్ని కులాలకు తిరుపతి రెడ్లు న్యాయం చేసేవారు. దీంతో తిరుపతి రెడ్లకు ఆనాడు రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనూ ప్రధానంగా రాయలసీమలో ఓ ప్రత్యేకత ఉండేది. అయితే కాలక్రమేనా తిరుపతి రెడ్లకు కాస్త పవర్ తగ్గిందని చెప్పవచ్చు. ఎందుకంటే రాయలసీమలోని కడప చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన రెడ్లు తిరుపతికి వ్యాపార రీత్యా తిరుపతికి వచ్చారు. మొదటగా వ్యాపారం మీద దృష్టి పెట్టి చిన్న చిన్నగా తిరుపతి రెడ్లను, వారి కుటుంబ సభ్యులను మచ్చిక చేసుకున్నారు. మరి కొంతమంది కడప రెడ్లు తిరుపతి చుట్టు పక్కల ప్రాంతాల్లోని రెడ్ల కుటుంబాలతో వివాహ సంబంధాలు ఏర్పరచుకుని మరింత దగ్గరయ్యారు. అంతవరకు బాగానే ఉంది. కానీ కడప ఫ్యాక్షనిస్ట్ రాజకీయం కొంతమంది కడప రెడ్ల ద్వారా తిరుపతికి చేరింది. దీంతో వారు మొదటగా పక్క రిజిస్టర్ భూములు కొన్నారు. ఆ రిజిస్టర్ పక్కనున్న ప్రభుత్వ భూములపై ఓ కన్నేసి నేడు రూ. కోట్లు సంపాదించుకుని మరింత లగ్జరీ లైఫ్ అనుభవిస్తున్నారు.అందులో భాగంగానే వ్యాపార రీత్యా వచ్చిన నాటి సామాన్య భూమన కరుణాకర్ రెడ్డి నేటి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబం నేడు ఆయన తిరుపతినే కాకుండా రాయలసీమ చివరికి రాష్ట్రాన్ని శాసించే పరిస్థితికి వచ్చారు. చివరికి స్థానిక రెడ్లకు గురువయ్యాడు. అందులో భాగంగానే స్థానిక చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. వారి కుటుంబం. తిరుపతి రెడ్లు ఎంతో సహనం తో కడప రెడ్లకు అన్ని రంగాల్లో చేదోడు వాదోడుగా ఉంటున్నారు. అయితే తిరుపతి రెడ్లను భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబం చులకనగా చూడడమే మిగతా 2లో

## తిరుపతిలో వైసీపీకి భారీ షాక్



8లో

# పారదర్శకంగా పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్

### - ఈ నెల 6లోపు ఓటరు స్లిప్పుల పంపిణీని పూర్తి చేయాలి
### 5, 6వ తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ : కలెక్టర్ ఎస్.షణ్మోహన్

**కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఓటరు స్లిప్పుల పంపిణీని ఈనెల 6 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏడు నియోజకవర్గాల ఆర్‌ఓలతో ఈ నెల 5,6 వ తేదీలలో పోస్టల్ బ్యాలెట్, 6,7 తేదీలలో హెూమ్ ఓటింగ్ ను పగడ్బందీగా పారదర్శకం గా నిర్వహించేందుకు తగు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ మాట్లాడుతూ ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అందుకుగుణంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల 5,6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించు కునేందుకు ఏర్పాటు చేసిన ఫెసిలి టేషన్ సెంటర్లలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలనన్నారు. జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉండి పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఓటరు జాబితాతో ఆర్‌ఓలు ముందస్తుగా సరి చూసుకొని సిద్ధం చేసుకోవాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్‌ను ఎలా వినియోగించుకోవాలనే అంశంపై పోస్టర్స్‌ను ప్రదర్శించాలనన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి నిర్వహించే రికార్డులను పక్కాగా మిగతా 2



## వైకాపా అధికారంలోకి వస్తే
# మీ సంక్షేమ పథకాలు కొనసాగింపు

### - వైకాపా అభ్యర్థి మేరీగ మురళీధర్

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలో వైకాపా మేరీగ మురళీధర్ శనివారం స్థానిక నాయకులతో కలిసి విస్తృత ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా తిమ్మసముద్రం వెంకటేష్‌పల్లి, కాంద్ర, అయ్యవారిపాలెం, మేగనూరు గ్రామాల్లో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్ విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా అధి కారంలోకి వస్తే మీ సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగుతాయని అన్నారు. మీ ఓటు ద్వారా విజయం అందించాలని మరొకసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎద్దల నరేందర్ రెడ్డి, జడ్పి టిసి ఊటుకూరు యామిని, మహేంద్రరెడ్డి, ఎంపీపీ గురవయ్య, వైస్ ఎంపీపీ మెదనోలు శ్రీనివాసులురెడ్డి, రవిరాజు, అయ్యవారిపాలెం సర్పంచ్ మంజులమ్మ, నారా యణరెడ్డి, మేగనూరు సర్పంచ్ గొర్ల విజయ, రమేష్, నాయకులు మనుబోలు కృష్ణయ్య, బాబురెడ్డి, ఎల్లా శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, సునీల్ రెడ్డి, శేషారెడ్డి, నల్లిబోయిన కిష్టయ్య, తిరుపాల్‌యాదవ్, రమణయ్య, చంచలరావు, రాఘవులు, మధు, శ్రీనివాసులు, కోటు అశోక్, తదితరులు పాల్గొన్నారు.





గూడూరు మండలంలో వైకాపా అభ్యర్థి మేరీగ మురళీధర్ విస్తృత ప్రచారం

## చిత్తూరును స్మార్ట్ సిటీగా చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. ప్రజానికంతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకొని ఎన్నికల్లో గెలిచిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. టీ దుకాణంలో టీ వేస్తూ చూపరులను ఆశ్చర్యపరిచారు. టిఫిన్ సెంటర్లో ఇడ్లీ, దోశలు పోశారు. ప్రజలకు అభివాదం చేస్తూ చర్చివీదిలో ప్రచారాన్ని సాగించారు. ఆటో డ్రైవర్లతో మాట్లాడి వాళ్ళ కుటుంబం సంక్షేమానికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## తెలుగుదేశం. బిజెపి అభ్యర్థులను గెలిపించండి.



ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి. శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ సూచనలతో ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన తిరుపతి పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ కమలం గుర్తుకి, శ్రీకాళహస్తి అసెంబ్లీ తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డికి సైకిల్ గుర్తుకి మద్దతుగా వెలగపల్లి వరప్రసాద్ కుమార్తె డాక్టర్ స్ఫూర్తి ముఖ్య అతిధిగా ఎన్నికల ప్రచారం శ్రీకాళహస్తి పట్టణంలోనిబేరి వారి మండపం దగ్గర నుండి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి చాగణం శైలజ, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ప్రజ్ఞ శ్రీ, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమర్నాథ్ ,పట్టణ ప్రధాన కార్యదర్శిలు కోనేటి అయ్యప్ప, పుణ్యం ఢిల్లీ కుమార్, మద్దు వాసు యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు లింగాబత్తిన గోపాల్, వీరా స్వామి ఆచారి, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఇమిడి శెట్టి మోహన్ రావు, ఈశ్వరయ్య, శేషుకుమార్, యువ మోర్చా సభ్యులు రమేష్ నాయుడు, ఢిల్లీ కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గాజు గ్లాస్ కి ఓటు వేయండి

**- ఆరణి గెలుపు కోసం సుగుణమ్మ ప్రచారం**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలలో గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి బిజెపి, తెలుగుదేశం బలపరిచిన ఎన్డీఏ కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును గెలిపించాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా శనివారం 25వ వార్డు పల్లె వీధి పరిధిలో క్లస్టర్ ఇంచార్జి బుల్లెట్ రమణ ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వరుసు నెంబర్ 3పై మీ అమూల్యమైన ఓటును వేసి ఆరణి శ్రీనివాసులను గెలిపించాలని కోరారు. వైసిపి అరాచక పాలన పోవాలంటే ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ప్రజలందరూ ఎన్డీఏ అభ్యర్థికి ఓటు వేసి ఆరణి శ్రీనివాసులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వినుగొండ సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి, వార్డ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుప్పయ్య, శీను, యూనిట్ ఇంచార్జి జగదీశ్వర రెడ్డి, నాగ మునిశ్వరి, కల, రామూర్తి యాదవ్, అశోక్, కోదండ, బాలు, జ్ఞాన శేఖర్, హేమంత్ కుమార్ రెడ్డి, రవి కుమార్, పురందర్ బాబు, వేలూరు గణేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** ఆధ్యాత్మిక నగరంలో ప్రజలు భక్తి భావం పెంపుకు నగర సంకీర్తన మండలి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తనలు చేపట్టినట్లు గుండాల గోపినాథ్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం తిరుపతి గోవిందరాజు స్వామి ఆలయం నుంచి దాదాపు 100 మంది నగర సంకీర్తన మండలి సభ్యులు సంప్రదాయ వస్త్రధారణతో గోవింద నామాలు ధరించి గోవింద నామ సంకీర్తన గోష్ఠిలో చేపట్టారు. మహిళా భక్తులు అధికంగా పాల్గొని అన్నమయ్య కీర్తనలతో భక్తి భావాన్ని పెంచారు. ఈ సందర్భంగా నగర సంకీర్తన మండలి సభ్యులు గూండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ సర్వజనులు సంతోషంగా ఉండాలన్న సంకల్పంతో నగరంలో ప్రతి శనివారం నగర సంకీర్తన చేస్తున్నామని వివరించారు. ఇందులో ఆసక్తి ఉన్న స్థానికులు ప్రతి శనివారం గోవిందరాజ స్వామి ఆలయం నుంచి జరిగే నగర సంకీర్తనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె ఎన్ రాజా, నరసింహ రెడ్డి, ముద్దుకృష్ణమరెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, తిరుపాల్ ఆచార, చెంగారెడ్డి, హనుమంతరావు, జేజిరెడ్డి, జయమ్మ, ధనమ్మ, శాంతిప్రియ, సుశీల, పద్మావతి, మణికుమారి, రాధ, ఉమ, సంతమ్మ, విక్రమ స్వామి పాల్గొన్నారు.



## చీకటి కోణం..!

(మొదటి పేజీ తరువాయి...)

సరిపడా డబ్బులు చెల్లించుకొని చెన్నై చేరి అక్కడ స్మగ్లింగ్ చేసేవాడని తన బాల్య మిత్రులు తెలిపారు. ఆ స్మగ్లింగ్ వ్యాపారం లోనే ఇలా కోట్లు సంపాదించాడని వారు చెబుతుంటారు. ఐతే ఇప్పటికి అంతుచిక్కని విషయం ఏమిటంటే ఇరవై సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకొని కట్టుబట్టలతో ఇంటినుండి గెంటివేయబడ్డ అతను ఎలా కోట్లు సంపాదించాడు. అతని అక్రమ సంపాదనకు కారకులెవరు. నేటి సమాజంలో అనేక మంది యువత ఉద్యోగాలు లేక తమ అవస్థలు వర్ణతీతంగా మారిన నేపథ్యంలో ఆయన కిటుకు తెలిస్తే వారు కూడా అలా అలా పైకెదిగిపోతారన్నట్లు ప్రతి ఒక్కరూ భావిస్తున్నారు. అతని సంపాదన న్యాయ బద్ధమే నని బోడే రామచంద్రాయాదవ్ ఎన్నికల లోపే శ్వేత పత్రం విడుదల చేయగలడా? అని గుసగుసలు వినిపిస్తు న్నాయి. తాను అక్రమంగా సంపాదించిన ఆస్తులకు సంబంధించి వివరాలను ప్రజలకు వివరిస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. అంతే కాదండోయ్ 2019 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టి తరపున పోటీ చేసి కార్యకర్తలకు బుల్లెట్లు కొనిచ్చి అవి మీకు సొంతం అని చెప్పి తిరిగి పీక్కున్న సందర్భాలు ఉన్నాయి. అప్పుడు ఎన్నికల్లో టోకన్లు ఇచ్చి ప్రజలను ఆకట్టుకోవడానికి ఎన్నికల తర్వాత టోకన్లు ఎన్ని ఇస్తే అన్ని రెండువేలరూపాయలు ఇస్తామని ప్రజలను మోసం చేసిన బడా స్మగ్లర్, ప్రస్తుత ఎన్నికల్లో కూడా ప్రజలను మభ్యపెడుతూ రెఫరల్ ప్రోగ్రాం అంటూ ఆది సారథి ఒకటి నుండి తొంబైతొమ్మిది మందిని పార్టిలో చేర్పిస్తే ఒక సర్టిఫికెట్టు మరియు పార్టి కిట్టు ,100-999 మద్య సిల్వర్ కాయిన్ మరియు కిట్టు ,1000-2499 మద్య గోల్డ్ కాయిన్ మరియు కిట్టు,2500-4999 మద్య ఆండ్రాయిడ్ మొబైల్,5000-9999 మద్య ఐ ఫోన్,10000-24999 మద్య బైకు మరియు పార్టి ప్రియారిటీ,25000 పైన కారుమరియు పార్టి ప్రియారిటీ అని 2019 లో మాదిరిగానే ప్రజలను మభ్య పెడుచున్నాడు.ఇంకోవిషయం ఏమిటంటే ఇతను ఎక్కడ గాని చూడండి తన వ్యక్తిగత,కుటుంబ విషయాలు బహిర్గతం చేయడు. అంతేకాకుండా ఈ మద్య సదుంలో జరిగిన ఘటనలో ఇతనే కావాలని అనుమతులు లేకున్నా ఆ ప్రదేశానికి వెళ్ళడం,అక్కడ వాళ్ళను రెచ్చగొట్టి మాట్లాడటం చేశాడు. కాబట్టే వాళ్ళు తిరగబడ్డారు. ఇతని ఇంకోకోణం ఏమిటంటే ఎవరైనా ఇతని అపాయింట్ మెంట్ తీసుకుంటే ఇతను ఎవరిని సరైన సమయానికి కలవడు,ఇతని ప్రవర్తన వలన చాలా మంది ఇతన్ని కలవడానికి ఇష్టపడరు. అసలు ఇతని వ్యవహారానికి కారకులెవరు. ఇతనిని బికారి నుంచి అపర కుబేరున్ని చేసిన ఆ అదృష్ట శక్తి ఎవరు అంటూ ప్రతి ఒక్కరి ప్రశ్న.. ఆయన వ్యవహరించే తీరు కూడా అత్యంత ప్రశ్నార్థకంగా ఉంటుంది. దీంతో ఆయన రాజకీయాలకు అన్ఫిట్ అంటూ పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.

## భూమన కుటుంబానికి ‘ రెడ్ల’గండం

(మొదటి పేజీ తరువాయి...)

కాకుండా తిరుపతి రెడ్ల అభివృద్ధిపై ఉక్కు పాదం మోపారు. వారిని రాజకీయంగా ఆర్థికంగా ఎదిగనివ్వకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన తిరుపతి రెడ్లను భూమన కరుణాకర్ రెడ్డి అనగ దొక్కారు. కడప రెడ్ల కు మాత్రం పెద్ద పేట వేస్తు వచ్చారు వస్తున్నారు. దీంతో 2014 ఎన్నికల్లోనే భూమన కరుణాకర్ రెడ్డి కి కాస్త తిరుపతి రెడ్ల సత్తా ఏమిటో చూపెట్టారు. 2019లోనూ అదే పరిస్థితి రిపీట్ అయ్యే నేపథ్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో తిరుపతి ఎమ్మెల్యేగా భూమన కరుణాకర్ రెడ్డికి కాస్త ఊరట లభించింది. అయితే పూర్తిస్థాయిలో భూమన కరుణాకర్ రెడ్డి మెజార్టీతో గెలవలేదనే నగ్న సత్యం కూడా ప్రతిపక్షాలు ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పదేపదే సభలు సమావేశాలు ప్రెస్మీట్లో ద్వారా చెబుతూ వస్తూ కన్నీరు మున్నేరు అయ్యేది. కానీ కడప రెడ్లకు తిరుపతి రెడ్ల సహాయ సహకారాలు అందుతున్న కాలం అందిన కాలం సుగుణమ్మ పరిస్థితి రాజకీయ రంగంలో దయనీయ పరిస్థితి. పూర్తిస్థాయిలో చెప్పాలంటే ఆమె రాజకీయ భవిష్యత్తు శూన్యం అని చెప్పవచ్చు. భూమన కరుణాకర్ రెడ్డి తన హయాంలో ఇటు టీటీడీ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన హోదాలో అటు తిరుపతి ఎమ్మెల్యే హోదాలో తిరుపతి రెడ్లకు ఆయన చేసింది ఏమీ లేదు. చివరికి తిరుపతి రెడ్లను రాజకీయరంగంలో ఉక్కు పాదంతో తొక్కి వేశారని తిరుపతి రెడ్ల నుంచి వినిపిస్తున్న సమాచారం. అంతే కాకుండా 2024లో తిరుపతి రెడ్లు వారి కుటుంబ సభ్యులు ఈ పర్యాయం భూమన కరుణాకర్ రెడ్డి వారి కుటుంబం పై రహస్య ఓటింగ్ ద్వారా కాస్త గట్టిగా బుద్ధి చెప్పే అవకాశం కనిపిస్తుంది. అంతేకాకుండా తిరుపతి రెడ్లకు రాజకీయరంగంలో జరుగుతున్న అన్యాయంపై కొంతమంది తిరుపతి రెడ్ల సంఘానికి చెందిన ప్రతినిధులు కూడా కరపత్రాలు వేసేందుకు సిద్ధమైనట్లు కూడా విశ్వసనీయ సమాచారం. దీంతో భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబానికి, ప్రధానంగా తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో ఉన్న భూమన అభినయ్ రెడ్డికి ఈ పర్యాయం చేదు అనుభవం కనిపించే అవకాశం కనిపిస్తుంది. అయితే 2024లో తిరుపతి రెడ్లు భూమన కరుణాకర్ రెడ్డి కి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డికి చుక్కలు చూపిస్తారా లేకుంటే పోనీలే మనవాడే అని సర్దుకుపోతారా అనేది కొద్ది రోజుల్లోనే తేల నుంది.

## పారదర్శకంగా పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించాలన్నారు.

ఫెసిలిటేషన్ సెంటర్స్ లో సిబ్బంది అనుకూలతను బట్టి ఎక్కువ కౌంటర్ల నిర్వహణ చేపట్టాలన్నారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ క్యూలైన్లు మరియు శాంతి భద్రతల నిర్వహణను పక్కా గా చేపట్టాలన్నారు. అనెగ్జర్ 5, అనెగ్జర్ 12 నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా సచివాలయానికి పంపాలన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలోని ఫెసిలిటేషన్ కేంద్రాలలో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు కంపార్ట్మెంట్ లను ఏర్పాట్లు చేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను తగు భద్రతతో స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలన్నారు. ప్రతి ఫెసిలిటేషన్ సెంటర్ నందు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలన్నారు.పారదర్శకంగా పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ జరగాలన్నారు.ఈ నెల 6, 7 తేదీలలో జిల్లాలో హెూం ఓటింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ తేదీలలో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో హెూమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకున్న వారు వారి ఇండ్ల వద్దనే అందుబాటులో ఉండేలా తగు సూచనలు ఇవ్వాలన్నారు.ఈనెల 5వ తేదీన నియోజకవర్గ ఫెసిలిటేషన్ కేంద్రాలలో చిత్తూరు జిల్లాలో పనిచేస్తూ ఈ జిల్లాలోనే ఓటరుగా ఎన్నికల పోలింగ్ విధుల్లోపాల్గొంటున్న ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులు, ఓ పి ఓ లు, మైక్రో అబ్జర్వర్లు, అంగన్వాడీలు ఈనెల 6వ తేదీన నియోజకవర్గ ఫెసిలిటేషన్ కేంద్రాల లో చిత్తూరు జిల్లాలో పనిచేస్తూ ఈ జిల్లాలోనే ఓటరుగా ఎన్నికల పోలింగ్ విధుల్లోపాల్గొంటున్న పోలీసులు, ఆర్ టి సి డ్రైవర్ లు, అత్యవసర సేవల ఓటర్లు, మీడియా పర్సన్స్ ఎన్నికల విధుల్లో నియామకం కాబడ్డ వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు, ఎన్నికల విదుల్లో ఉన్న ఇతర అధికారులు.తమ ఓటుహక్కు కలిగి ఉన్న సొంత నియోజక వర్గంలో ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించు కోవాలన్నారు. ఈ జిల్లాలోనే పని చేస్తూ పోస్టల్ బ్యాలెట్ కి ఈనెల 26 లోపు దరఖాస్తు చేసుకోని వారు తమ ఓటు హక్కు కలిగిన నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్లి సంబంధిత దృవపత్రాలు చూపించి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చును.ఈ నెల 5,6 తేదీలలో జిల్లా కలెక్టరేట్ లో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు.చిత్తూరు జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాలలో పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగస్తులు జిల్లా సచివాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు.ఈ నెల 5, 6 తేదీలలో ఉ. 9:30 నుండి సా. 6 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించు కోవచ్చు.



**ఫెసిలిటేషన్ వివరాలు**

165-పుంగనూరు నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పుంగనూరు,170 నగరి నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం జడ్పీ ఉన్నత బాలికలు పాఠశాల, పుత్తూరు,171 జీ డి నెల్లూరు నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం ఎం పి పి పాఠశాల, జీ డి నెల్లూరు,

172-చిత్తూరు నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం పి వి కే ఎన్ ప్రభుత్వ కళాశాల గిరీం పేట, చిత్తూరు,173-పూతలపట్టు నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం జడ్పీ ఉన్నత పాఠశాల, పూతలపట్టు,174 పలమనేరు నియోజక వర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలమనేరు,

175 కుప్పం నియోజకవర్గం నందు ఫెసిలిటేషన్ కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం,

పోస్టల్ బ్యాలెట్ వినియోగం నిమిత్తం తీసుకురావాల్సిన పత్రాలు

ఏపిక్ ఐడి ఓటరు కార్డు

ఆధార్ కార్డు ప్రభుత్వంతో జారీ చేయబడ్డ ఇతర గుర్తింపు కార్డులు ఎన్నికల విధుల కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వుల కాపీలను తీసుకురావాల్సి ఉంటుందన్నారు.

## మరింత అభివృద్ధికి గాజు గ్లాస్ కు ఓటు వేయండి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వంతోనే తిరుపతి నగరం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు ప్రజలు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఆరణి శ్రీనివాసులును అఖండ మెజార్టీతో గెలిపించాలని కూటమి నాయకులు ప్రచారం చేశారు. భవాని నగర్ లో టిడిపి 34వ డివిజన్ లో 114,115, బూత్‌ల్లో ఇంచార్జ్ మునిశేఖర్ రాయల్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం టిడివి, బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో భూకబ్జాలు, దౌర్జన్యాలు భూ ఆక్రమణలు, రౌడీయిజం నశించాలంటే రానున్న ఎన్నికలలో ఆరణి శ్రీనివాసులును గెలిపించాలని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడంతో పాటు ప్రజల భవిష్యత్తులో మరింత మార్పు వస్తుందని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో 34వ యూనిట్ ఇంచార్జ్ జి. సురేష్ కుమార్ బూత్ కన్వీనర్లు రవి, భూపతి, యశ్వంత్, సుబ్బు, 34 వార్డు తెలుగుదేశం, జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్నతోనే సంక్షేమం సాధ్యం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాలు అందాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్ళీ జగనన్నను సీఎంగా చేసుకోవాలసిన అవసరం ఉందని మండల అధ్యక్షులు శేఖర్ రాజు అన్నారు. శని వారం మండలంలోని ముక్కరవానిపల్లి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాన్ని అందించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ పార్టీ అభ్యర్థి అభ్యర్థి కృపా లక్ష్మి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో జగనన్ను ఎదుర్కొనేందుకు ఎంతమంతి కుట్రలు పన్నినా ఓటు అనే ఆయుదంతో బగ్నం చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ, సర్పంచ్ గుణవతి లోకనాథం, ధనంజయవర్మ, మండల ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డి వైసిపి నాయకులు మురళి హమీద్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

– పీసీసీ కార్యదర్శి డాక్టర్ బత్తెయ్య నాయుడు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి మండలం గోపాల కృష్ణపురం, కమకుత్తూరు, అక్కుర్తి, ఉడవలపాడు, ముచ్చివేలు, ముద్దుముడి, మంగళ పూరి, యలివేడు, రెడ్డిపల్లి, ఓబిలాయపల్లి తదితర గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తెయ్య నాయుడు విస్తృతంగా పర్యటించి అక్కడ ప్రజలతో రైతులతో మమేకమై వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రైతుల రుణాలను 2 లక్షల వరకు రుణమాఫీ, రైతులు పండించే పంటకు జీఎస్టీ మినహాయింపు, అంతేకాకుండా పండించే పంటకు కనీస మద్దతు ధరను ఇచ్చేలా అధికారంగా న్యాయబద్ధం చేసి రైతులకు మేలు చేకూర్చే లాగా చేస్తామని, మా నాయకుడు రాహుల్ గాంధీ మేనిఫెస్టోలు కనబరిచారని కాబట్టి మే 13 వ తారీకున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తెయ్య నాయుడు కోరడం జరిగింది.

## వైకాపాలోకి వలసలు

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** మండలం దిగువ సాంబయ్యపాలెం గ్రామానికి చెందిన 8 తెలుగుదేశం పార్టికు చెందిన కుటుంబాలు, వారి అనుచరులు శివ రెడ్డి, మతయ్య ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎం దుర్గారెడ్డి, ఎస్ వెంకట్ రెడ్డి, పి రాఘవరెడ్డి, బి వెంకటరెడ్డి, వెంకట్ రెడ్డి, బి మహేష్ రెడ్డి, ఎస్ వెంకట్ రెడ్డి, ముని రెడ్డీ తదితరులకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నాం వాసు నాయుడు, జగదీశ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి, వినాయక రెడ్డీ, వెంకటరెడ్డి, శంకర్ రెడ్డి, చెంచు ముని రెడ్డి, సుబ్బారెడ్డి, మోహన్తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌డిఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి...

**తిరుపతి సిటీ మేజర్‌న్యూస్:** జగన్ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి వైపు పరుగులు తీయాలంటే ఎన్‌డిఏ కూటమితోనే సాధ్యమని 45 డివిజన్ అధ్యక్షులు లోకనాథ్ యాదవ్ తెలిపారు. శనివారం 45 వార్డు కు సంబంధించిన పలు ప్రాంతాలలో ఇంటింటా తిరిగి ఎన్‌డిఏ కూటమిని గెలిపించాలని కరపత్రాలు పంచుతూ, ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మధుసూదన్ యాదవ్, జగన్నాథం, రవి, కిరణ్, తులసి, సూరిబాబు, బాలరాజు, సుజాత, ఐసమ్మ, నాయుడమ్మ, లోకేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్లతో గెలిచేందుకు చెవిరెడ్డి యత్నం

**- దొంగ ఓట్ల నివారణకు పోలీసులు చర్యలు తీసుకోవాలి**

**- టీడీపీ జిల్లా ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి**



మోహిత్ రెడ్డికి 14 ఏళ్లకే దొంగ ఓటు సృష్టించిన ఓటర్ లిస్టును చూపుతున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో గెలవాలని దురుద్దేశంతో దొంగ ఓట్లు సృష్టిస్తూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని టిడిపి జిల్లా ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుమ్మలగుంటలో గత ఎన్నికల్లో సైతం 745 దొంగ ఓట్లు గుర్తించి తొలగించడం జరిగిందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో సహజ వనరులను ఇష్టానుసారంగా దోచుకుంటూ కోట్లు దండుకున్నారని, భావితరాల భవిష్యత్తు కోసం ఉన్న చెరువుల రూపు రేఖలు మార్చి తమ సొంత ఆస్తిగా మార్చుకునేసారని ఆరోపించారు. కాగితాలపై అభివృద్ధి చూపిన వ్యక్తిని చంద్రగిరి ప్రజలు కోరుకోవడం లేదని, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు సుపరిపాలన అందించాలని పోరాడుతున్నామన్నారు. ఈ ఎన్నికల్లో సైతం అదే దొంగ ఓట్ల రీతిలో గెలిచేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. 2014లో 14 ఏళ్ళు వయసున్న తన కుమారుడికి ఓటు హక్కు కల్పించడం విరుద్ధం కాదా అని ప్రశ్నించారు. దీనిపై సంబంధిత అధికారులకు సూచించిన స్పందన లేదన్నారని తెలిపారు. ఆది వారం నుంచి తుమ్మలగుంటలోని 7 బూతులలో ఇంటింటా ఓట్లు సర్వే నిర్వహించి దొంగ ఓట్లు గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు తగిన భద్రత కల్పించి సహకరించాలన్నారు. తాము గుర్తించి సూచించే దొంగ ఓట్లపై అధికారులు సైతం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తుమ్మలగుంట పరిధిలో జరగనున్న పోలింగ్ రోజున అన్ని బూత్‌ల్లో మౌలిక వసతులతో పాటు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు చంగల్ రామానాయుడు, రాధా రాయల్, సిద్ధారెడ్డి, రేవంత్ కుమార్ పాల్గొన్నారు.

## శెట్టిపల్లి భూ సమస్యకు ఎన్డీఏ ప్రభుత్వంలో పరిష్కారం

**: జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తిరుపతిలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. రోజురోజుకీ తిరుపతిలో జనసేన పార్టీకి అనుకూలంగా ప్రజాధరణ పెరుగుతూ వలసల బాట పట్టారు. ఇందులో భాగంగా శనివారం శెట్టిపల్లికి చెందిన 30 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ ఎంపిటీసి బాలమునికృష్ణల నేతృత్వంలో జనసేనలో చేరారు. తెలుగుదేశం..బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పార్టీ కండువాలు కప్పి వారిని జనసేనలోకి ఆహ్వానించారు. అనంతరం నాయకులు తో కలిసి కరపత్రాలు పంచుతూ గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఆరు రోజుల్లో భూమన కుటుంబానికి తిరుపతి ప్రజలు రాజకీయ సన్యాసం కట్టబెట్టనున్నారని ఆరణి శ్రీనివాసులు చెప్పారు. తిరుపతిలో ప్రజలకు శాంతి, రక్షణ జనసేన, టిడిపి, బీజేపీ కూటమితోనే సాధ్యమని తెలిపారు. తిరుపతిలో ఏ వర్గం అసంతృప్తికి లోనుకాకుండా సేవ చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారని చెప్పారు. శెట్టిపల్లి భూ సమస్యపై పవన్ కళ్యాణ్ దృష్టి సారించినప్పటికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టించుకోలేదని ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఖచ్చితంగా పరిష్కరిస్తామని ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఆనంద్, పార్టీలో చేరిన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఆరణి గెలుపుకు సత్తు మధుసూదన్ యాదవ్ విస్తృత ప్రచారం

**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్:** తిరుపతి ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు గెలుపు కోసం తెలుగుదేశం పార్టీ 45 డివిజన్ యూనిట్ ఇంచార్జ్ సత్తు మధుసూదన్ యాదవ్ ఇంటింటి విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా శనివారం ఉదయం 45 డివిజన్ నందు బూతులు వారిగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుపతి నియోజకవర్గ పరిధిలోని 162 163 బూత్‌ల్లో శివ జ్యోతి నగర్ రామాలయం ఎర్ర మిట్ట తదితర ప్రాంతాలు అలాగే 164 165 శివ జ్యోతి నగర్ ముత్తు మరియమ్మ గుడి తదితర ప్రాంతాలు 166 బూత్ పరిధిలోని అయ్యప్ప కాలనీ ప్రగతి నగర్ పోస్టల్ కాలనీ తదితర ప్రాంతాల నందు విస్తృతంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 45 డివిజన్ యూనిట్ ఇంచార్జ్ సత్తు మధుసూదన్ యాదవ్ డివిజన్ అధ్యక్షుడు లోకనాథం యాదవ్ బూత్ కన్వీనర్లు జగన్నాథం సుజాత సూరిబాబు రవి ఐసమ్మ జనసేన పార్టీ నాయకులు శ్రీనివాసులు కిరణ్ తులసి





## కామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ప్రచారం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలంటూ వినతి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** గత రెండు పర్యాయాలుగా సూళూరుపేట నియోజకవర్గంలో వైసీపీ జెండా రెపరెపలాడింది.ముచ్చటగా మూడో సారి కూడ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవయ్య గెలవాలి అంటూ ఒన్స్ మోర్ సంజీవయ్య సార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.సార్వాత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని బంగారమ్మ పేట, చావాలి, చిల్లకూరు, పెళ్లకూరు కొత్తూరు పంచాయతీ నందు వైసీపీ ఇంటింటా ప్రచారం కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా ఎన్.డి.సి.సి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎ ప్రభుత్వం లేని విధంగా సంక్షేమ పథకాలను లబ్దిదారులకు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఈ ఐదేళ్ల పాలనలో అందించారని వారు పేర్కొన్నారు.ఇప్పుడు వరకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత ప్రజలకు అందాలంటే మరోమారు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు.రానున్న సార్వాత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా బరిలో నిలుస్తున్న కిలివేటి సంజీవయ్య ను, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ వైసీపీ ఎంపీ అభ్యర్థి గా బరిలో నిలుస్తున్న మద్దిల గురుమూర్తి నిమీ అమూల్యమైన ఓటు ద్వారా ఫ్యాన్ గుర్తిపై ముద్రించి అఖం డ మెజారిటీతో గెలిపించాలాని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, రాష్ట్ర వైద్య విభా గ ప్రధాన కార్యదర్శి పాలూరు మహేంద్ర రెడ్డి, చిల్లకూరు సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి,సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి,మండల కన్వినర్ ఒబ్బు వెంకటరత్నం, నాయకులు పివి రమణా రెడ్డి, లింగం నాయుడు అమరేంద్ర రెడ్డి,ఎల్లు మోహన్,గుంటపూడి నరేష్ సోషల్ మీడియా సైనికులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ చేయడానికి వచ్చాను

**చిత్తూరు పార్లమెంట్ సర్వతోముఖాభివృద్ధే నా అజెండా**

**మీట్ ది ప్రెస్‌లో ఎన్‌డిఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో విజనరీ లీడర్‌టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో తాను ప్రజాసేవ చేయడానికి వచ్చానన్నారు ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు. నన్ను నన్నుగానే చూడాలని, ఇతరులతో పోల్చవద్దంటూ విజ్ఞప్తి చేశారు. శనివారం చిత్తూరు ప్రెస్ క్లబ్ లో జరిగిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. తాను రాజకీయాలకు కొత్త అయినప్పటికీ రాజ్యాంగంతో పాటు ప్రజాస్వామ్య విలువలంటే అత్యంత గౌరవమన్నారు. అంతేకాక దేశానికి సేవలందించిన అనుభవం తన సొంత మన్నారు. చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్దే తన తన అజెండా అన్నారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలో తాను ఎన్నో సమస్యలు గుర్తించానని, తాను గెలిచిన వెంటనే వాటికి పరిష్కార మార్గాన్ని చూపుతానన్నారు. ముఖ్యంగా పరిశ్రమలు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి, నిరుద్యోగ యువతీ యువకుల ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడతానన్నారు. పారిశ్రామిక వేత్తలు కావాలనుకునే వారికి అన్నిరకాలుగా అండగా ఉంటానని తెలియజేశారు. ఇకపోతే తన పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నెలకొన్న సాగు, తాగు నీరు సమస్యకు చక్కటి పరిష్కార మార్గాన్ని చూపుతానన్నారు. మరి ముఖ్యంగా అన్నదాతలకు చేయూతనిచ్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే చేనేతలకు బాసటగా నిలిచి, వారిని ఏ మేరకు ఆదుకోగలమో అన్న అంశాలను పరిశీలిస్తామన్నారు. అన్ని రంగాలలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించిన దగ్గుమళ్ళ ప్రసాదరావు, సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా టిడిపి పనిచేస్తుందన్నారు. తనను గెలిపిస్తే విద్యా, వైద్యరంగాలతో పాటు చిత్తూరు పార్లమెంటు ను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు దగ్గుమళ్ళ. తాను గెలిచిన వెంటనే తన ఆఫీసులో హెల్ప్ లైన్ అందు బాటులో ఉంటుందని, ప్రజలకు నిత్యం సేవలందిస్తుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే కూటమిని ఆదరించాలని, తనను గెలిపించాలని దగ్గుమళ్ళ ప్రసాదరావు అభ్యర్థించారు.



## రామచంద్రపురంలో గాలివాన భీభత్సం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం గాలివాన బీభత్సం సృష్టించింది. ఎండ తీవ్రత వల్ల అల్లాడిపోతున్న మండల ప్రజలకు శనివారం మధ్యాహ్నం వరుణ దేవుడు కరుణించడంతో మోస్తారు గాలివాన కురవడంతో వాతావరణంలో చల్లబడడం వల్ల మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మండలంలోని నడవలూరు సబ్ స్టేషన్ పరిధిలో నేలకు ఒరిగిన విద్యుత్ స్తంభాలు, నడవలూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు నిలిచిపోయిన విద్యుత్ సరఫరా, అనుప్పల్లి పంచాయతీ గోకులాపురం గ్రామానికి చెందిన కొర్లకుంట సిద్ధారెడ్డి, సాగు చేస్తున్న వరి పంట కోత దశలో ఉన్న ఈ పంట గాలివాన భీభక్షంతో నేలకొరిగిన నీటిపాలైందని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ గాలి వాన బీభత్సం వల్ల రామచంద్రపురం మండలంలోని నడవలూరు గ్రామంలో బలమైన గాలులు రావడంతో విద్యుత్ స్తంభం నేలకొరిగింది. పలు ప్రాంతాలలో విద్యుత్ తీగలు మరమ్మత్తులకు గురయ్యాయి. దీంతో పలు ప్రాంతాలలో విద్యుత్ కోత ఏర్పడింది. అలాగే పలుచోట్ల విద్యుత్ తీగల పైన చెట్లు కొమ్మలు పడడంతో విద్యుత్‌శాఖ అధికారులు ప్రవతమై మరమ్మత్తు పనులు చేపట్టారు.



# సీఆర్ కండ్రిగ గ్రామంలో పిడుగుల వర్షం

**పిడుగుల పాటకు మూడు పాడి ఆవులు మృతి**

**రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం..**

**అంధకారంలో సీఆర్ కండ్రిగ గ్రామం...**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** అకాలంగా మెరుపులతో కూడిన పిడుగులు వర్షం వల్ల శనివారం మండలంలో పిడుగులపాటుకు మూడు పాడి ఆవులు మృతి చెందాయి. అలాగే రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసమైన సంఘటన పెనుమూరు మండలంలోని చిన్నమ్మ రెడ్డి కండ్రిగ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో తేలిక పాటు తుంపర జల్లులతో వర్షం మొదలైంది దీంతోపాటు దక్షిణం వైపు ఒక్కసారిగా మెరుపులతో కూడిన పిడుగులు పడే పెద్ద శబ్దంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యే విధంగా పిడుగులు వర్షం పడడంతో శనివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. ఉగ్రాణం పల్లె, జిట్టిగుండ్ల పల్లె, సాతం భాకం, మఠంపల్లె, కలవగుంట, పులికల్లు, ఎలుంగుండ్లపల్లె ప్రాంతాలలో వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో పిడుగుపాటుకు చిన్నమ్మరెడ్డి కండ్రిక ఆది ఆంధ్ర వాడలో జ్యోతిశ్వర్‌కు చెందిన రెండు పాడి ఆవులు, అలాగే చిన్నమ్మరెడ్డి కండ్రికకు చెందిన రామకృష్ణ పాడి అవు పిడుగు పాటుకు మృతి చెందాయి. దీంతో సుమారు రూ.2లక్షలు వరకు ఆస్తి నష్టం వాటిలిందని పాడి రైతులు తీవ్రంగా ఆవేదన గుర య్యారు. అలాగే చిన్నమ్మ రెడ్డి కండ్రిగలో గ్రామానికిసరఫరా అయ్యే రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పిడుగు పాటుకు ధ్వంసమయ్యాయి. దీంతో సిఆర్ కండ్రిగ గ్రామంలో విద్యుత్ సరఫరా లేకుండా అంధకారం గ్రామంలో అంధకారం నెలకొంది. అలాగే పరిసర గ్రామాల్లో విద్యుత్తు సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.





# మోదీ సభను విజయవంతం చేద్దాం

**సభాస్థలాన్ని పరిశీలించిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 8న టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం కలికిరిలో జరిగే భారీ బహిరంగ సభ ఏర్పాట్లును సభకు కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సభా స్థలాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. చేపడుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించి అన్ని జాగ్రత్తలు పాటిస్తూ సభ ఏర్పాట్లులో చిన్న పొరపాటుకు తావు లేకుండా చూడాలన్నారు. అనంతరం రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మర్యాదపరంగా కలిసి మోడీ సభ ఏర్పాట్లపై చర్చించారు. ప్రధాని మోడీ హాజరుకానున్న ఈ సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కదలిరావాలని ముఖ్యనేతలు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ఈనెల 8వ తేదీ జరగనున్న ప్రజాగళం సభకు ప్రధాని మోడీ హాజరువుతున్నారు. కలికిరి ప్రజాగళం సభ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందన్నారు. ఏపీ చరిత్రలో అనేక పార్టీలు పొత్తులు పెట్టుకున్నాయి. రాష్ట్ర భవిష్యత్ కోసమే మూడు పార్టీలు పొత్తుపెట్టుకున్నాయిన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రజలు పొత్తును ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే వారంతా ప్రజాగళం సభలో పాల్గొని విజయ వంతం చేయాలన్నారు. అధికారులు స్వేచ్ఛగా పనిచేయాలి. ప్రజాస్వామ్యాన్ని పునరుజ్జీవింపచేసుకుని ఎన్నికలకు సన్నద్ధమవుదాంఅని చెప్పారు.



# బలిజలను దగా చేసిన బాబు, పవన్

**బలిజల సంక్షేమాన్ని కాంక్షించిన సీఎం జగన్**

**వైఎస్ఆర్‌సీపీ నేత, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం, జనసేన పార్టీల కోసం ప్రజా క్షేత్రంలో నిరంతరం శ్రమించిన తిరుపతి బలిజ నేతలను నిస్మరించి స్వార్థ రాజకీయ పదవి కోసం పార్టీ మారి వలస వచ్చిన ఆరణి శ్రీనివాసులకు చంద్రబాబు, పమన కల్యాణ్ తిరుపతి ఎమ్మెల్యే సీటు కేటాయించడం స్థానిక బలిజ నేతలను వంచనతో దగా చేయడం కాదా అని వైఎస్ఆర్సిపి నేత, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజి ప్రశ్నించారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత టీడీపీ హయాంలో బలిజల ఓట్లను దండుకొని అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు వారికి మేలు చేయకపోగా అణచివేతకు గురి చేశారన్నారు. కాపు బలిజల కోసమే జనసేన పార్టీ స్థాపన అని చెప్పిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్యాకేజీల కోసం టీడీపీతో కుమ్మక్కై కాపు, బలిజలను దగా చేశారని విమర్శించారు. కాపు, బలిజల సమస్యల పరిష్కారానికై ముద్రగడ్డ పద్మనాభం సారథ్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తే ఉద్యమాన్ని అణచివేసి కాపు, బలిజ నేతలపై తప్పుడు కేసులు బనాయించిన చరిత్ర చంద్రబాబుకే దక్కిందన్నారు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో కూటమిలో కేవలం 6 మంది బలిజలకు ఎమ్మెల్యే సీట్లు, ఇద్దరుకి ఎంపీ సీట్లు ఇచ్చి వివక్షత చూపడం దుర్మార్గమన్నారు. ఎన్నికల నేపథ్యంలో అధికారమే లక్ష్యంగా బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీ నేతలు కూటమి పేరులో మరో మారు వంచించి నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కాపు, బలిజలకు 31 ఎమ్మెల్యే సీట్లు, 6 ఎంపీ సీట్లు కేటాయించి వారికి చట్టసభల్లో అవకాశాలు కల్పించిన ఘనత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వందేనన్నారు. తిరుపతిలోని యావత్ బలిజలు ఆత్మ పరిశీలన చేసుకొని వంచించిన కూటమికి గుణపాఠం చెప్పి కాపు, బలిజల అభ్యున్నతికి కృషి చేస్తున్న వైఎస్ఆర్సీపీ గెలుపులో భాగస్వాము కావాలని కోరారు. అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయరెడ్డి ఆశీర్వదించి విజయం వైపు నడిపించాలని కోరారు. ఈ సమావేశంలో టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు అనిల్ రాయల్, వెంకటేష్ రాయల్, ఖాదీ శాఖ డైరెక్టర్ దుద్దేల బాబు, వైఎస్ఆర్సీపీ నేతలు ద్వారకనాథ్, భాస్కర్, వెంకటమునిరాయల్, సాయిప్రకాష్ పాల్గొన్నారు.



# మళ్లీ మన జగనన్నను సీఎం చేద్దాం..

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని విమర్శించే అర్హత థామస్ కులేదు**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని పేద ప్రజలకు కుల మత వర్గ విభేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే మళ్లీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేస్తే ప్రతి కుటుంబానికి తలుపు తట్టి సంక్షేమ పథకాలు అందిస్తారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్ అన్నారు. శనివారం మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. గడపగడప ప్రచారంలో ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని, ఈ ఆదరణ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ప్రతి కుటుంబానికి అందిస్తుండడంతోనే ప్రజల ఆశీర్వాదాలు దీనికి నిదర్శనం అన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి, ఎంపీ అభ్యర్థి రెడ్డప్పకు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఖండా మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే నారాయణస్వామి ని విమర్శించే అర్హత దేశం పార్టీ అభ్యర్థి థామస్‌కు లేదన్నారు. మత మార్పిడి కుల మార్పిడిలతో, క్రిస్టియన్ సంస్థల ద్వారా వేల కోట్లు డబ్బులను తీసుకువచ్చి ప్రజలను పంచుతూ తన ఉనికిని చాటుకుంటున్న ఇలాంటి థామస్ అనే వ్యక్తి నారాయణస్వామిని విమర్శించే అర్హత లేదని ఆయన తీవ్రంగా ఖండించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కృపా లక్ష్మి ఎల్.ఎల్.బి వరకు విద్యా వ్యాసం చేశారని నీలాంటి తప్పుడు సర్టిఫికెటతో డాక్టర్ అయ్యి నేడు న్యాయస్థానంలో చేతులు కట్టుకుని జవాబు ఇస్తున్న నీలాంటి వ్యక్తి సమ కుటుంబాన్ని విమర్శించే స్థాయికి ఎదగలేదని మరోసారి నారాయణస్వామి కుటుంబం పై విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెబుదామంటూ ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో కూటమి దే హవా

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రములో ఎన్.డి.ఎ కూటమిదే హావా అని మండల టీడీపి సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు అన్నారు.మండలంలోని పేరం రమేష్ నాయుడు నివాసం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ శుక్రవారం నాడు మండల కేంద్రమైన పెళ్లకూరులో ఉమ్మడి శాసనసభ అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ చేసిన ఎన్నికల ప్రచారం విజయోస్తు ర్యాలీ వలె ఉనిందని వారు తెలిపారు. మండలంలో వైసీపీని వీడి టీడీపిలోకి వలసలు పెరిగాయాని వారు అన్నారు. మండలంలోని టీడీపి నాయకులు అంతా మెజారిటీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు.అనంతరం టీడీపి మండల ఎస్.సి.సె.ఎల్ అధ్యక్షులు కన్నలి వాసు పేరం రమేష్ నాయుడు ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మురళి కృష్ణా రెడ్డి రాధా నాయుడు, పేరం మధు నాయుడు పాల్గొన్నారు.



# అభివృద్ధికి పట్టం కట్టండి : చంద్రశేఖర్ రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** అభివృద్ధికి పట్టం కట్టండి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు శనివారం నూతగుంటుపల్లిలో గడపగడపకు మీ మోహిత్ రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు నత్తకుప్పంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సాయి శశికాంత్ ఇంటింటికి తిరిగి ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని ఓటర్లు కోరారు పుల్లం నాయుడు తండ్రి పంచాయతీలో సిరిపురెడ్డి కేశవరెడ్డి ఇంటింటికి తిరిగి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅభివృద్ధికి మరొకసారి పట్టణం కట్టాలని ప్రజలు కోరారు ప్రతి ఇంటికి వాళ్ళ ఇంటివస్తు



తీసుకువచ్చి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను వివరించారు. సంతోషంగా జీవనం సాగించాలంటే ఫ్యాను గుర్తుకు ఓటేయాలని వాటర్‌లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో అనుప్పల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, కానాల శంకర్ రెడ్డి, కానాల కృష్ణారెడ్డి, కామసాని సాంబశివారెడ్డి, దేవరాజులు రెడ్డి, త్రిపురాంతకం రెడ్డి, ఎద్దుల ఇరగం రెడ్డి , నెత్త కుప్పం వైసీపీ నాయకులు మోహన్ రెడ్డి, మోహనా చారి, ఆక మధుసూదన్ రావు, గణపతి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని క్షిరసముద్రం గ్రామం వద్ద చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు పొదలపల్లి గ్రామానికి చెందిన నాగరాజు కుమారుడు పవన్ (24) పల్లిపట్టు నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో తిరిగి వస్తుండగా క్షీరసముద్రం గ్రామానికి చెందిన జగదీశ్వర నాయుడు ద్విచక్ర వాహనంలో రోడ్డు క్రాస్ చేయగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో పవన్ అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన జగదీశ్వర్ నాయుడుని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై రాజ కుల్లాయప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ఆసుపత్రికి తరలించారు.



# అసదుద్దీన్ ముస్లింల ద్రోహి : ఖాదర్ బాషా

రామకుప్పం, మేజర్‌న్యూస్: రామ కుప్పంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీలో ముస్లింలు జగన్‌కు అండగ నిలవాలని అసదుద్దీన్ పిలుపునివ్వడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ముస్లింలను అసదుద్దీన్ కుటుంబం దశాబ్దాలుగా రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటుంది తప్ప ముస్లింల అభ్యున్నతికి చేసింది ఏమీ లేదన్నారు ఏపీలో ముస్లింల రిజర్వేషన్లకు ఎసరు పెట్టిన జగన్కు మద్దతు ఇవ్వాలని అసుదుద్దీన్ ఎలా చెప్తారని ప్రశ్నించారు సీఎం జగన్ ముస్లిం రిజర్వేషన్లపై తన తొత్తు ఆర్ కృష్ణయ్య ద్వారా న్యాయస్థానంలో పిటిషన్ వేసింది వాస్తవము కాదా అని కూడా ఆయన ప్రశ్నించారు అంతేకాకుండా టీడీపీ పాలనలో ముస్లిం సంక్షేమం కోసం అమలు చేసిన అన్ని పథకాలను జగన్ రద్దు చేశారు అన్నారు ముస్లింలు ఈ విషయాన్ని గుర్తించి చైతన్యవంతులై ఎవరి దుష్ప్రచారాలను నమ్మకుండా ఎన్నికల్లో టిడిపి కండగా నిలవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నేతలు మునాఫ్ నస్రు మహమ్మద్ రఫీ సలాం సాబ్ ఆదిల్ అక్బర్ సాబ్ హనీఫ్ సాబ్ చాంద్ భాషా హాఫిజ్, అప్పా, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.



# 10 ఏళ్ల పాలనలో 20 ఏళ్లు వెనక్కి..

**- సర్వం దోచి మకాం మార్చిన ఎమ్మెల్యే..**
**- టీడీపీ రాష్ట్ర నాయకులు మనోహర్ చౌదరి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రెండు సార్లు ప్రజలను మభ్య పెట్టి, మోసం చేసి గెలిచారు. ఈసారి ఓటర్లలో చైతన్యం వచ్చిందని భావించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి.. చంద్రగిరిని వదిలి ఒంగోలుకు మకాం మార్చారని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సి.మల్లవరం ఇంచార్జ్ మనోహర్ చౌదరి విమర్శించారు. చంద్రగిరిలో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా ఉన్న సహజ వరులను దోచేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇప్పుడు ఒంగోలుకు పారిపోయారని చంద్రగిరి నియోజకవర్గం మల్లవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మనోహర్ చౌదరి ఆరోపించారు. చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పంచాయతీల వారీగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం మల్లవరం పంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో వందలాది మంది తెలుగు తమ్ముళ్లు మహిళలు కలిసి పంచాయతీ పరిధిలోని శ్రీనివాసపురం, ముస్లిం పేట, కాలూరు హరిజనవాడ తదితర ప్రాంతాలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే జరిగే మేలును వివరించారు. స్థానిక మహిళలు వారికి అడుగడుగునా కర్పూర హారతులతో పూలమాలతో స్వాగతం పలికారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఖచ్చితంగా పులివర్తి నానిని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మనోహర్ చౌదరి మీడియాతో మాట్లాడుతూ పదేళ్లపాటు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో మఠం భూములను, ఇసుకను, ఎర్రచందనాన్ని దోచుకుని కోట్లకు పడగలేత్తారని ఆరోపించారు. చెవిరెడ్డి తన అనుచరులకు తప్ప నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని మండిపడ్డారు. తీరా ఓడిపోతామని తెలిసి ఇప్పుడు ఒంగోలుకు పారిపోయి ఎలాంటి రాజకీయ అనుభవం లేని తన కొడుకుని ఇక్కడ నిలబెట్టారని ఎద్దేవా చేశారు. 100 శాతం చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని అయితే తాము నాని మెజార్టీ కోసం ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని దోపిడీ దారులు పాలిస్తున్నారు. 10 ఏళ్ల పాలనలో చంద్రగిరి 20 ఏళ్లు వెనక్కి పోయింది. కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది. సహజ సంపదను దోచి, మఠం భూములు, ప్రభుత్వ భూములు కబ్జా చేసి రూ 5వేల కోట్లు వెనకేసుకున్నారని ఆరోపించారు. పాఠశాలకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000, ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4వేల పింఛను, ఉచిత ఇసుక పాలసీ టీడీపీ ప్రభుత్వం అందజేస్తుందని మనోహర్ చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర, మునయ్య, నవీన్, ప్రభు, మురళి, జానకి, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయండి

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు తెలిపారు శనివారము కటికపల్లి పిల్లి గుండ్లపల్లి మంగుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపు ముఖ్యమని ప్రతి ఒక్కరు సైనికుల లాగా కష్టపడి చంద్రబాబు నాయుడుకు విజయం అందించాలని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావు ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో భూపతి రెడ్డి చంద్రబాబు రెడ్డి నరసింహారెడ్డి నిరంజన్ రెడ్డి హేమాద్రి యాదవ్ కుమార్ బాలాజీ నాయుడు బాబు బాలాజీ నాయుడు వేమన నాయుడు తదితరులు పాల్గొన్నారు



## కూటమి అభ్యర్థుల గెలుపు కోసం పరిశీలకుల ప్రచారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలుపు కోసం జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గం పరిశీలకులు కూరగాయల లక్ష్మీపతి ముమ్మర ప్రచారం చేపట్టారు. శనివారం ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి విష్ణు నివాసం ప్రాంతంలో టాక్సీ యూనియన్ డ్రైవర్స్, తోపుడు బండ్లు, వ్యాపార సముదాయాలలో కరపత్రాలు పంచుతూ అసెంబ్లీ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును, పార్లమెంటు అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కాపు నాడు జిల్లా అధ్యక్షులు నాగరాజు, అనంతపురం అర్బన్ నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి రాజేష్ యాదవ్, నగర జనసేన నాయకులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణపై సమావేశం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్స్ తో ఓ ప్రైవేటు హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు నియోజకవర్గ పరిశీలకులు చిట్టీ బాబు, పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, జనసేన పార్లమెంట్ అధ్యక్షులు హరిప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎన్నికలలో అధికార పార్టీని దీటుగా ఎదుర్కొని ఎన్డీఏ కోటమీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. బూత్‌ల వద్ద ఎలాంటి అవకతవకలు జరగకుండా బూతు లెవెల్ ఏజెంట్లు పక్కాగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ మబ్బు దేవనారాయణ రెడ్డి పులిగోరు మురళీకృష్ణారెడ్డి, నగర అధ్యక్షులు వంటి కుంట శంకర్ నారాయణ, పుష్పవతి యాదవ్, 50 వార్డు అధ్యక్ష కార్యదర్శులు, యూనిట్ ఇన్చార్జులు, బూతు కన్వీనర్లు, పాల్గొన్నారు.



## కూటమి గెలుపు అభ్యర్థుల ను గెలిపించండి

### ఆర్సి మునికృష్ణ ఇంటింటా విస్తృత ప్రచారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ గెలుపు కోసం 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా శనివారం భవాని నగర్ పరిధిలోని 108, 109, 110, 111 బూత్‌లలో కూటమి అభ్యర్థులు ఆరణి శ్రీనివాసులకి గాజు గ్లాస్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌కి కమలం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 35 డివిజన్ ప్రెసిడెంట్, ఎస్వీఎం శ్రీధర్, జనరల్ సెక్రటరీ జగ్గా, యూనిట్ ఇంచార్జ్ శ్రీలక్ష్మి తెలుగుదేశం నాయకులు హరిబాబు, హేమాద్రి, సురేష్, సుజాతమ్మ, దర్శన్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, జనసేన నాయకులు డాక్టర్ హరి రాయల్, తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## వాలంటీర్ల రాజీనామా

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం వెంకన్నపాలెం సచివాలయ పరిధిలోని తిమ్మనాయుడు పాలెం గ్రామ వాలంటీర్లు 8 మంది స్వచ్ఛందంగా తమ విధులకు రాజీనామా సమర్పించారు. వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రభుత్వానికి లబ్ధిదారులకు వారిధిగా పనిచేశామన్నారు. వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశామన్నారు. అలాంటిది వాలంటీర్లను బిజెపి, టిడిపి, జనసేన నాయకులు హేళన చేస్తూ పలు ఆరోపణలు చేస్తున్నందున మనస్థాపం చెంది తాము స్వచ్ఛందంగా విధులకు రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు.



# ఆధారాలు చూపించాల్సిందే :ఉజ్వల్ కుమార్

**పుత్తూరు, పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా, పిచ్చాటూరు చెక్ పోస్ట్‌ను తిరుపతి పార్లమెంటరీ జనరల్ అబ్జర్వర్ ఉజ్వల్ కుమార్ ఘోష్ శనివారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి మద్యం, నగదు, మాదకద్రవ్యాలు ప్రలోభ పరిచే వస్తువులు సరఫరా కాకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్ పోస్టుల వద్ద నియోజక వర్గంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా పోలీసు బృందాలు ముఖ్యమైన జంక్షన్లు, నియోజకవర్గంలోకి ప్రవేశించే ప్రదేశాలలో ఆశ్చర్యకరమైన డైనమిక్ తనిఖీలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా రూ.50 వేల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకువెళ్లి నట్లయితే సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు. నగదుకు సంబంధించిన తగిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం ఉత్తమమన్నారు. ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఆర్వో నరసింహులు, తాసిల్దార్ హుస్సేన్ సాహెబ్, ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.





## ముస్లింల రిజర్వేషన్ హర్షం

### వైసీపీ నేత షేక్ సిరాజ్ బాషా

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నెల్లూరు సిద్ధం సభలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్ ను సాగిస్తామని బహిరంగ ప్రకటన చేయడంపై శ్రీకాళహస్తిలో వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు వక్ఫ్ బోర్డ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు సిరాజ్ భాష విలేకరుల సమావేశ నిర్వహించి ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు సిటీ గాంధీ విగ్రహం సెంటర్ వద్ద బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రసంగిస్తూ, మైనార్టీలకు ఎప్పటికీ అండగా ఉండి..తాము 4 శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తామని స్పష్టం చేస్తామండలంపై హర్షం వ్యక్తం చేశారు. కూటమిగా బిజెపితో పొత్తు పెట్టుకుని తమ రాజకీయ స్వలాభాల కోసమే చంద్రబాబు డ్రామాలుఆడుతున్నారని. బిజెపి జనసేన టిడిపి నాయకులంతా ఒక్కటే ముస్లింల రిజర్వేషన్ ఎత్తివేయడానికి కుట్ర చేస్తున్నారని, ముస్లింల రిజర్వేషన్లను ఎత్తివేయడంపై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మద్దతు తెలియజేయడం కాదా ఊసరవెల్లి రాజకీయమని, ముస్లిం రిజర్వేషన్లకు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కట్టుబడి ఉన్నారా?" అంటూ మైనార్టీ నాయకులు. ఆయన ప్రశ్నించారు. ఈ ముస్లింల రిజర్వేషన్ కొనసాగాలంటే, ముస్లింలంతా జాగృతిఅయి ,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి. మరో మరో ముస్లిం అంతా తమ ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా ఆయన ముస్లిం సోదరులకు కోరారు.



# ప్రజలకు సేవకురాలిగా పని చేస్తా గెలిపించండి

### ఎన్నికల ప్రచారంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

### వైకాపా ను గెలిపిద్దాం.. అభివృద్ధిని సాధిద్దాం డిప్యూటీ సీఎం కే.నారాయణస్వామి

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని 49 కొత్తపల్లి మిట్ట పంచాయతీలలో ఎన్నికల ప్రచారంలో నన్ను ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు. ఎన్నికలలో ప్రచారం భాగంగా శనివారం స్థానిక కాపు సంఘం అధ్యక్షుడు విజయబాబు, డివి డిల్లయ్య ఆధ్వర్యంలో వైకాపా నేతలతో కలిసి పంచాయతీలో తదితర గ్రామాల్లో పర్యటించి ఓటును అభ్యర్థించారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడడానికి గత ఐదేళ్లు అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేశారన్నారు . బటన్ నొక్కి సంక్షేమ పథకాలు లబ్ధిదారులు ఖాతాలో నేరుగా జమ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తే రాష్ట్రంలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి వైయస్సార్ పార్టీ శ్రేణుల కలిసి ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టో అందించిన హామీలను కరపత్రికలతో పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ముద్రించి గెలిపించాలని ఓటర్ల అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మణి, జడ్పిటిసి ప్రసాద్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గురువారెడ్డి, ఎంపీపీ సరిత స్థానిక సర్పంచ్ డివి డిల్లయ్య, నాయకులు కోటిరెడ్డి బాబు. డిసెంబర్ శెట్టి, కుప్పయ్య, చిట్టి మహేష్, అమృత్ రాజ్, టి బాబు, ఆనందన్, రామచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## కన్యకా పరమేశ్వరిని దర్శించుకున్న బొజ్జల బృందమ్మ

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిని అమ్మవారిని దర్శించుకున్న టీడిపి మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ, బిజెపి అభ్యర్థి వరప్రసాద్ రావు సతీమణి లక్ష్మీ వరప్రసాద్. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రేణిగుంట ఆర్యవైశ్యులు సంఘం నాయకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో



బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిని ప్రజల గెలిపించవలసిందిగా అభ్యర్థించారు. గతంలో తెలుగు దేశం ప్రభుత్వ హయాంలోని ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కలిగిందని తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు, మెరుగుపడుతుందని బొజ్జల బృందమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణంలోని ఆర్యవైశ్య నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వృషభ నిర్యాణ ఆరాధన కార్యక్రమం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వృషభ నిర్యాణ ఆరాధన కార్యక్రమాలు నెదురుకుప్పం



మండలం, నల్లవెంగనపల్లె పంచాయతీ, కొండారెడ్డి గ్రామంలో ఆదివారం జరుగుతాయని కామసాని వంశీయుల పెద్దలు మీడియాకు తెలిపారు. శనివారం వారు మీడియాకు చెప్పిన వివరాలిలా కామసాని వంశీయుల కులదవమైన వృషభం కాలం చెల్లింది. ఆనవాయితీ ప్రకారం ఆ వంశీయులు అరమండలం రోజున ఆరాధన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి కులదైవమైన కనుగొండ రాయ స్వామి ప్రతిరూపమైన వృషభ ఆరాధన ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు చెప్పారు. అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పెద్దలు తెలియజేశారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బిజెపి తెలుగుదేశం బలపరుస్తున్న ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను, బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌ను గెలిపించాలని టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఆర్.ముని రామయ్య ఓటర్లను కోరారు. శనివారం 17వవార్డు పరిధిలోని 158,159,160, బూత్‌లలో ఓటమి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచి ఎమ్మెల్యే అభ్యర్థి గాజు గ్లాసు నెంబర్ 3 పై, ఎంపీ అభ్యర్థికి కమలం గుర్తుపై ఓటు



వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటుంబ నాయకులు చిన్నబ్బా, జయ, నీలిమ, సింధుజ, సంపత్, ముని, మల్లీశ్వరి, సునీత, దేశమా, కవిత, ముని రత్నమ్మ, పరంధామా, బాలాజీ పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త పార్థివ దేహానికి నివాళులు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత నాగరాజు తెలుగుదేశం



పార్టీకి తీరని లోటు అని రేణిగుంట మాజీ సర్పంచ్ రేణిగుంట గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎంజీ రెడ్డి తెలిపారు. శనివారం నాగరాజు పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంజీ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం సీనియర్ నాయకులు నాగరాజు మృతి చెందడం పార్టీకి తీరనిలోటు సిటీ సుబ్రహ్మణ్యం, కన్నయ్య శ్రీనివాసులు తెలియజేశారు.

## తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని గురజాల ప్రతిమ అన్నారు. ఈ మేరకు శనివారం నగరంలోని 3, 7 డివిజన్లో పరిధిలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి గురజాల ప్రతిమ ప్రజాగళం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ ఉమ్మడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓట్లేసి గురజాల జగన్మోహన్ దగ్గుమల్ల ప్రసాద్ రావు లను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాగలం ఇంటింట ప్రచారానికి విచ్చేసిన గురజాల ప్రతిమను పలువురు సాలువలతో సత్కరించి పూల బొకేలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నగర పాలకకో ఆప్షన్ నెంబర్ నళిని తిరుకుమరన్, టిడిపి నేతలు సీఎం త్యాగరాజన్, శంకర్, గోపాలకృష్ణ, బాబురెడ్డి, అశోక్ కుమార్, శివకుమార్, వినోద్, మణి, జనసేన పార్టీ నేతలు మురగ, వెంకటేష్, కుమరేశ్, ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జోరుగా వైకాపా ఎన్నికల ప్రచారం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగు మాడవీధుల్లో 13వార్డ్‌లో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. వైయస్సార్సీపి నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్సీపి తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తి. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డిల కోసం ఎన్నికలప్రచారాన్ని నిర్వహించారు. అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ నవరత్న సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డి కావాలన్నారు. శ్రీకాళహస్తి పట్టణం 13వార్డుల్లో వైసీపీ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం చేపట్టి నవరత్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్లీ వైసీపీకి ఓటేయాలని అంజూరు తారక శ్రీనివాసులు అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని, ఎంపీ గురుమూర్తిని మరోసారి గెలిపించి శ్రీకాళహస్తి అభివృద్ధికి సహకరించాలని గడపగడప



కు వైయస్సార్ ప్రభుత్వం కార్యక్రమంని నిర్వహించాము. ఈ సంక్షేమ పథకాలు నవరత్నాలు పథకాలు అని గడపగడపకు అందాయని తెలియజేశారు. ప్రతి ఒక్క కుటుంబంకి కూడా నవరత్నాలు పథకాలు అందినాయి మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నాయకుడు చెప్పని విధంగా మీ ఇంటి కి పథకం చేరి ఉంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని కోరుతున్నాము తెలియజేశారు. అటువంటి చెప్పే దమ్ము ధైర్యం ఉంటే ఏకైక వ్యక్తి మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒకరే అని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ సైనికులకు పనిచేసి రాబోయే ఎలక్షన్‌లో కచ్చితంగా శ్రీకాళహస్తి నియోజవర్గంలో గతంలో 38వేల మెజార్టీతో బియ్యపు మధుసూదన్ రెడ్డి విజయం సాధించారు. అదేవిధంగా ఈ ఎన్నికలలో గతంలో కంటే కూడా రెట్టింపు మెజార్టీతో బియ్యపు మధుసూదన్ రెడ్డిని శ్రీకాళహస్తి శాసనసభ్యులుగా విజయం సాధించే విధంగా మన వైయస్సార్సీపీ నాయకులందరూ సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు పండాల రాజు,14 వార్డ్ ఇంచార్జ్ వేలూరు రమేష్, లత, కంట ఉదయ్ కుమార్, సెన్నీరు కుప్పం శేఖర్, ముగరాల గణేష్, కొండూరు నరసింహులు, అంజూరు లక్ష్మణ గిరిబాబు, ఉత్తరంజి శరవణ, పోలస్వామి కార్తికేయన్, పులి రామచంద్ర, మత్తయ్య, చింతామణి పండు, ఆవుల శ్రీనివాసులు, చానభాష, పుట్టం రాజా ముదిరాజ్, పాల మంగళం రవి, గరికిపాటి చంద్ర,అర్ముగాం, మురళి, మున్నా, నాగరాజు, పాలమంగళం రవి, మురళి, కార్తీక్, గిరిగౌడ్, మాతయ్య, మణి, మాలతీ, సాయి, మునికుమార్, నజీర్, రస్సులు, రఫీ, హాసిన్‌ఖలీల్, సయ్యద్, నాగూర్ బాషా, జుమ్మేషా, మునిరెడ్డి, ఎంకుమార్, రవి, బాలిశెట్టి నరసింహులు, చింతామణి యానాది, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యులని ఆకర్షిస్తున్న టీడీపీ సిద్ధాంతాలు

### టీడీపీలో చేరిన గుండె వైద్య నిపుణులు జంగా శ్యామ్ ప్రసాద్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ విధివిధానాలు, సిద్ధాంతాలు అన్ని వర్గాల వారిని ఆకర్షిస్తున్నాయి. కూటమి మేనిఫెస్టో మరింతగా ప్రజల ఉత్సాహాన్ని నింపుతుంది. ఈ క్రమంలో శనివారం చిన్న గొట్టిగల్లు పర్యటనలో ఉన్న టీడీపీ ఎమ్మెల్యే



అభ్యర్థి పులివర్తి నానిని రామచంద్రాపురం మండలం, వేపకుప్పం పంచాయతీ చెందిన గుండె వైద్య నిపుణులు జంగా శ్యామ్ ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో వైద్యులపై జరిగిన దాడులు అరాచకాలు గత ఏ ప్రభుత్వంలో జరగలేదని, వైద్యులకు సకాలంలో జీతాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, డాక్టర్ సుధాకర్‌ని ఏవిధంగా చిత్రహింసలు పెట్టారో ప్రజలందరికీ తెలుసునని ఎలాంటి స్వార్థం, స్వలాభం లేకుండా అహర్నిశలు పార్టీ కోసం, ప్రజా శ్రేయస్సు కోసం పరితపిస్తున్న పులివర్తి నానిని గెలిపించి ఒక మంచి వ్యక్తికి చంద్రగిరి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి చంద్రగిరి అభివృద్ధికి బాటలు వేయాలని నియోజక వర్గ ఓటర్లను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రామచంద్రాపురం తెలుగుదేశం మాజీ మండల అధ్యక్షులు లీలా మోహన్, చట్టత్తూరు కాలేపల్లి సర్పంచ్ చిరంజీవి రెడ్డి, వేప కుప్పం టిడిపి నాయకులు బాలచంద్రారెడ్డి, ఆళ్ల మడుగు కృష్ణా రెడ్డి, బట్టే లీల క్రిష్ణ, అనుప్పల్లి పంచాయతీ టిడిపి నాయకులు ఎద్దుల చిట్టిబాబు రెడ్డి, పంతల చిట్టిబాబు, బలిజ పల్లె టీడీపీ నాయకుడు దిలీప్ పాల్గొన్నారు.

## గొప్ప వాగ్గేయకారుడు త్యాగరాజు స్వామి

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** త్యాగరాజుస్వామి గొప్ప వాగ్గేయకారుడని వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రుద్రకోటి సదాశివం అన్నారు. త్యాగరాజ స్వామి జయంతి వేడుకలను త్యాగరాజ స్వామి వారి జయంతి వేడుకలను శనివారం తిరుపతి వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో యూత్ హాస్టల్‌లో ఘనంగా నిర్వహించారు. త్యాగరాజ స్వామి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి కర్పూర నీరాజనాలను సమర్పించి భక్తితో అంజలి ఘటించారు. రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ త్యాగరాజ స్వామివారు కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ఒకరిని త్యాగయ్య, త్యాగబ్రహ్మ అనే పేర్లతో కూడా ఆయన ప్రసిద్ధుడయ్యారని తెలిపారు. నాదోపాసన ద్వారా భగవంతుని తెలుసుకోవచ్చని నిరూపించిన గొప్ప వాగ్గేయకారుడని కొనియాడారు. ఆయన కీర్తనలు శ్రీరామునిపై ఆయనకుగల విశేష భక్తిని, వేదాలపై, ఉపనిషత్తులపై ఆయనకున్న జ్ఞానాన్ని తెలియపరుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వి.సత్య నారాయణ, గోవింద శెట్టి, రావిపాటి సత్యనారాయణ, రామచంద్రయ్య, ఎస్ ముని రత్నం, అన్నవరపు శ్రీనివాసులు, కృష్ణమూర్తి, జి.చంద్రశేఖర్, వేణు గోపాల్, ఉపేంద్ర, జనార్ధన్ పాల్గొన్నారు.



## ఆరణి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులును అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలుగు యువత జిల్లా అధికారి ప్రతినిధి ఖాజాభాయ్ పిలుపునిచ్చారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా శనివారం తెలుగు యువత జిల్లా అధికారి ప్రతినిధి ఖాజా భాయ్ ఆధ్వర్యంలో 30వ వార్డ్ నెహ్రూనగర్ నందు ముస్లిం మైనారిటీ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆవుల బాలసుబ్రమణ్యం సీనియర్



టీడిపీ నాయకులు వూక విజయ్ కుమార్, వార్డ్ నాయకులు, జాఫ్ఫార్ , రాష్ట్ర మైనారిటీ సెల్ మెహబూ భాష అక్రమ్, ఖాదర్భషా, నసిరద్దీన్, అల్తాఫ్, వసీమ్,చందభాష,హర్షద్, అక్బర్, మాషుక్ రఫీ హిందుస్తానీ తదితరులు హాజరై ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాజా బాయ్ మాట్లాడుతూ ఆరని శ్రీనివాస్ గెలుపు తిరుపతి అభివృద్ధికి చిహ్నం అన్నారు. 2024లో నారా చంద్రబాబు నాయుడు సీఎం అయితే రాష్ట్ర అభివృద్ధి వాయువేగంతో ముందుకు వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం జగన్ ను ఇంటికి పంపి కూటమి జెండాలను ఎగరేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లి చంద్రబాబు నాయుడును సీఎం చేసుకోవాలని దీనిలో భాగంగానే తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# నగరంలో కమిషనర్ అరుణ సుడిగాలి పర్యటన

**- కూలిన వృక్షాల తొలగింపు**



**చిత్తూరు కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగరంలో శనివారం సాయంత్రం బలమైన గాలులు, వర్షం కురిసిన నేపథ్యంలో పరిస్థితిని పర్యవేక్షించేందుకు నగర కమిషనర్ డా. జె అరుణ నగరంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. కూలిన వృక్షాలను, రోడ్లపై పడిన కొమ్మలను తొలగించాలని, పరిస్థితులను వేగంగా చక్కదిద్దాలని నగరపాలక ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులను అప్రమత్తం చేశారు. కమిషనర్ కొంగారెడ్డిపల్లి, కట్టమంచి, వన్నియర్ బ్లాక్, తిమ్మారెడ్డి సర్కిల్, గాంధీ సర్కిల్ ఎమ్మెస్సార్ సర్కిల్, చామంతిపురం, వివేకనంద సర్కిల్, ఇరువారం తదితర ప్రాంతాల్లో పర్యటించి జరుగుతున్న చెట్లు, కొమ్మల తొలగించే పనులను పరిశీలించారు. స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా మొక్కలు తొలగించి, శుభ్రత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ స్తంభాలకు సంబంధించి ట్రాన్స్కో అధికారులతో మాట్లాడారు. నగరపాలక పరిధిలో ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారుల ఆధ్వర్యంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎన్ని ప్రాంతాల్లో పరిస్థితులను పర్యవేక్షించి పనులను వేగంగా చేయించారు. రెస్క్యూ బృందాలు పెద్ద, వృక్షాలను కొమ్మలను వేగంగా తొలగించే పనులు చేపట్టారు. నగర పాలక అధికారులు, వార్డు పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులు, అమినిటీ కార్యదర్శులు, మేస్త్రీలు, నగరపాలక పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులు వేగంగా పనులు చేపట్టడంతో సాయంత్రానికే నగరంలో చాలాచోట్ల రోడ్లపై పడిన చెట్లు, కొమ్మలను తొలగించారు.

# నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్‌కు ఆరు పోలింగ్ కేంద్రాలు

**- జాయింట్ కలెక్టర్,**
**చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ ఓ శ్రీనివాసులు**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ కు సంబంధించి రాజకీయ పార్టీలు పోలింగ్ ఏజెంట్లు నియమించుకోవలని జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి. శ్రీనివాసులు పేర్కొన్నారు.శనివారం స్థానిక పీ వి కె యన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎలక్షన్ విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగుల ఈనెల 5,6 తేదీలలో పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ పై వివిధ రాజకీయ పార్టీ ల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ ఓ మాట్లాడుతూ ఎన్నికల విధులలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందని తెలిపారు. 5,6 తేదీలలో స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 6 పోలింగ్ కేంద్రాలని ఏర్పాటు చేయడం జరిగిందని, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల విడిలలో పాల్గొంటున్న పి ఓ లు, ఏ పి ఓ లు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్ వీడియో గ్రాఫర్లు,పోలీసు, సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కమిషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 85 సంవత్సరాల పైబడి నడవలేని బెడ్ పై వారిని 76 మందిని గుర్తించడం జరిగిందని వీరి నుండి 6 తేదీ ఉదయం సెక్టోరియల్ అధికారితో పాటు పోలింగ్ టీం బి యల్ ఓ,పోలీస్ ల్ సిబ్బంది వారి ఇండ్లకు ఓటు వేయించుకొని రావడం జరుగుతుంది అన్నారు. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ కు సంబంధించి రాజకీయ పార్టీలు పోలింగ్ ఏజెంట్లు నియమించుకోవలన్నారు. పోస్ట్ పోస్టల్ బ్యాలెట్,హోం ఓటింగ్ సంబంధించిన ఓటర్ల జాబితాను అందుబాటులో ఉందని, అవసరమైన వారికి అందజేయడం జరుగుతుందన్నారు.5 తేదీ ఉదయం 8 గంటలకల్లా పార్టీల పోలింగ్ ఏజెంట్లు హాజరు కావాలన్నారు. పోలింగ్ కేంద్రానికి ఎవరు కూడా మొబైల్ ఫోన్స్ తీసుకురాకూడదన్నారు.సెల్ ఫోన్స్ కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఈ సమావేశంలో ఏఆర్వోలు శ్రీనివాసరెడ్డి విజయలక్ష్మి సెక్టోరియల్ అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నగొట్టిగల్లు సమగ్రాభివృద్ధే నా లక్ష్యం

**- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ముసుగులో కుట్ర**
**- మన పల్లెకు మన పులివర్తి నాని కార్యక్రమం**

**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** చిన్నగొట్టిగల్లు మండల సమగ్రాభివృద్ధి నా లక్ష్యమని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. శనివారం పులివర్తి నాని ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. చిన్నగొట్టిగల్లు మండలం, దేవరకొండ, చిట్టేచర్ల, ధీన్ దార్ల పల్లి, ఎగువూరు, దిగువూరు, నెలిట్లవారిపల్లె, తిప్పిరెడ్డిగారి పల్లె, జంగావాండ్ల పల్లె, రంగన్నగారిగడ్డ, కోటబైలు, చిన్నగొట్టిగల్లు, చట్టేవారిపాళెం, భాకరాపేటలలో పర్యటించి సభలు, సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ అధినేత చంద్రబాబు అధికారంలోకి వస్తే తప్ప.. రాష్ట్రానికి ఐటీ పరిశ్రమలు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేక యువత వలస వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. ఆగిపోయిన పోలవరం కట్టాలన్నా, అమరావతి రాజధాని కట్టాలన్నా, ఐటీ పరిశ్రమలు రావాలన్నా తెలుగుదేశం జనసేన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం రావాలని చెప్పారు. అభివృద్ధిలో అత్యంత వెనుకబడిన చిన్నగొట్టిగల్లు మండల రూపురేఖలు మార్చడం నా ముందున్న లక్ష్యమని స్పష్టం చేశారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు సమస్యలు పరిష్కారిస్తానని హామి ఇచ్చారు. కోల్డ్ స్టోరేజ్, గార్మెంట్ ఫ్యాక్టరీ తీసుకువస్తానని భరోసా ఇచ్చారు.

**ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ముసుగులో కుట్ర ..**

ఆస్తి మాదే... రికార్డుల్లో మా పేరే ఉంది, మాకేం భయం... అనుకుంటే పొరపాటే. రాత్రికి రాత్రే రికార్డులు మారిపోవచ్చు. మీ



పేరు స్థానంలో రాజకీయ నేత చెప్పిన పేరు వచ్చి చేరొచ్చు. వైకాపా ప్రభుత్వం కుట్ర పూరితంగా, దురుద్దేశంతో ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని (టైటిలింగ్ యాక్ట్-2022) తీసుకొచ్చిందని పులివర్తి నాని ఆరోపించారు. దీనిద్వారా ప్రజల స్థిరాస్తులపై చట్టబద్ధ హక్కుల నిర్ణయం అధికారులకు ఉంటుందన్నారు. ఇక్కడ పైకి కనిపించేది అధికారులైనా.. వారి ముసుగులో పెత్తనం చెలాయించేది ప్రభుత్వ పెద్దలు, రాజకీయ నేతలే. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా లేకపోతే స్థిరాస్తులు మీవి కాకుండాపోవడం ఖాయం. బలహీనులు, అమాయకులు, సన్నచిన్నకారు రైతు వైకాపా వైసీపీ కుట్రకు బలయ్యే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ యాక్ట్ ను రద్దు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మే 13 న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

**- ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

శ్రీకాళహస్తి రూరల్ మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి ప్రజల భిక్షతో గెలిచాను, ప్రతినిత్యం మీకు అందుబాటులో ఉంటూ కరోనా కష్టకాలంలో మీ అందరికీ తోడుగా ఉన్నాను. నేడు మీ అందరి ఆశీర్వాదాలుకు ప్రజా ఆశీర్వాద పాదయాత్ర ద్వారా మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించండి అని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కోరారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా శనివారం మండలంలోని కోదండ రామాపురం, సుబ్బానాయుడు కండ్రిగ, రామలింగాపురం, బొక్కసం పాలెం, పుల్లారెడ్డి కండ్రిగ,అమ్మపాలెం, చుక్కలనీడిగళ్ళు, టిఎంవి కండ్రిగ, రాచగున్నేరి, చల్లపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి సిద్ధమంటూ మండలంలో అడుగుపెట్టిన ఎమ్మెల్యేకి ముందుగా వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బర్రి హేమభూషణ్ రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, బత్తి రెడ్డి, రామిరెడ్డి, శంకర్ రెడ్డి, మంగారెడ్డి, చంగల్ రాయులు, ముని కృష్ణారెడ్డి, గున శేఖర్, బత్తిరెడ్డి, వేణు రెడ్డి, జై కృష్ణారెడ్డి, సుందర్ రామిరెడ్డి, బత్తిరెడ్డి, మురగయ్య, గున్నయ్య, శంకరయ్య, మనోహర్, మధుసూదన్ రెడ్డి, రవీంద్రారెడ్డి, గంగి రెడ్డి, సురేంద్ర రెడ్డి, శేఖర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, వినోద్, జగదీష్, నరసింహులు, పెంచలయ్య, కందతి ఈశ్వర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, చంద్రారెడ్డి, రఘు కేశవరెడ్డి, వెంకట్రామిరెడ్డి, అంకయ్య, మధు, వినోద్, చిట్టి, సింధు, కరుణాకర్ రెడ్డి, వినీత్, నాని, రాంబత్తి రెడ్డి, బత్తి రెడ్డి, శాంతి, శుభ రత్నమ్మ, కే భాస్కర్ రెడ్డి, కే ఈశ్వర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, కప్ప సుబ్రమణ్యం రెడ్డి, రేఖ, నాగరాజు, రవి, సీనయ్య,చుక్కల కిరణ్, దుర్గారాజు, చుక్కల



వైఎస్ఆర్ పార్టీ ప్రచారంలో శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే

# తిరుపతిలో వైసీపీకి భారీ షాక్

**- దొడ్డరెడ్డి కుటుంబంతో 100 మంది టిడిపిలో చేరిక**
**- రామకృష్ణారెడ్డికి పార్టీలో సమసిత స్థానం : నరసింహ యాదవ్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తో ఎదురుదెబ్బ తగిలింది. పెద్దకాపు లే అవుట్ కు చెందిన దొడ్డారెడ్డి కుటుంబం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి నేతృత్వంలో దొడ్డారెడ్డి ప్రకాష్ రెడ్డి, జికే రమణ, జికే సుధ, మునిరత్నం, రమణారెడ్డి, ప్రసాద్, బి.గణేష్, తాతయ్య, పెరుమాల్, జయరాం, శరహరి, హరి, ప్రసన్న, మణితో పాటు వందమంది ముఖ్య నాయకులతో టిడిపిలో చేరారు. శనివారం టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో వీరికి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ భూకబ్జాలు, కమిషన్ లతో ఐదేళ్ళుగా తిరుపతిని పట్టిపీడించిన భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డీలకు రాజకీయ సన్యాసం తప్పదన్నారు. తిరుపతిలో ప్రశాంత వాతావరణం ఎన్డీఏ లక్ష్యమని చెప్పారు. ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పాలనతో విసిగి ఎన్డీఏ కూటమి వైపు చూస్తున్నారని తెలపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డికి ప్రాధాన్యత దక్కలేదని, టిడిపిలో రామకృష్ణారెడ్డి సముచిత స్థానం కల్పిస్తామని నరసింహయాదవ్ తెలిపారు.



ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడుల పాలనలోనే తిరుపతి అభివృద్ధి జరిగిందన్నారు. కరుణాకర్ రెడ్డి పాలనలో తిరుపతి గంజాయి కేంద్రంగా మాత్రమే అభివృద్ధి చేశారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ కరుణాకర్ రెడ్డి అహంకారపూరిత పాలనను ప్రజలు తిరస్కరించడానికి సిద్దంగా ఉన్నారన్నారు. తిరుపతిలో ఎన్డీఏ కూటమి జయకేతనం ఎగురవేస్తుందని ఆమె స్పషం చేశారు. మాజీ ఎమ్మెల్యే మోహన్ మాట్లాడుతూ 2004 ఇళ్ళు మాత్రమే ఉన్న కరుణాకర్ రెడ్డి కుటుంబానికి 2024నాటికి వేల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో ప్రజలకు తెలిపాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన అభినయ్ రెడ్డి తన తల్లి, తండ్రి, భార్య ఆస్తులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి, పులుగోరు మురళీకృష్ణారెడ్డి, కృష్ణయాదవ్, ఆర్సీ మునికృష్ణ, చినబాబు, ఆముదాల తులసి, పుష్పావతి, ఎన్వి రమణ, నెలవాయి మురళి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116